# తొలి అక్షరం

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 270 పేజీలు - 6 బుధవారం 21 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై దుమారం

**సచివాలయం ముందు ఏర్పాటుకు నిర్ణయం**
**తీవ్రంగా తప్పుపట్టిన బిఆర్ఎస్ నేత కెటిఆర్**
**పెట్టి తీరుతాం..టచ్ చేస్తే అంతేనంటూ సిఎం రేవంత్ హెచ్చరిక**
**రాజీవ్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు**

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 20:** 2024 డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ స్ఫూర్తిని కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని, నైతికతను ఎవరూ శంకించాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా సీఎం అన్నారు.ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దార్శనికుడికి ఘన నివాళి అర్పించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సోమాజిగూడలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సీఎం పుష్పాంజలి ఘటించారు. రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు కూడా రాజీవ్ హయాంలో తీసుకున్నవే అని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. యువతకు ఆదర్శప్రాయుడైన రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడని, అలాంటి స్ఫూర్తిమంతమైన నాయకుడి విగ్రహాన్ని సచివాలయం ముందు ప్రతిష్టించుకోవడం ఎంతైనా సముచితమని, త్వరలోనే ఆ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాల మేరకు యువతను అన్ని రంగాల్లో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రజాప్రభుత్వం తలపెట్టిందని, అందులో భాగంగానే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మారుమూల తండాలు, గూడేల్లో,

వివరాలు 2లో

## సమస్యలను పక్కదారి పట్టించే చర్యలు

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై బండి విమర్శలు

**తొలి అక్షరం/కరీంనగర్, ఆగస్టు 20:** అధికార పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ, ఆరు గ్యారంటీ స్కీమ్‌ల హామీలపై చర్చను డైవర్ట్ చేయడానికే విగ్రహాల లొల్లిని తెరపైకి తీసుకొచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల సవాళ్లు, ప్రతి సవాళ్లు ప్రజల దృష్టిని మళ్ళించడానికే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతులు ఆందోళన చెందుతుంటే.. మీకు విగ్రహాల సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. విగ్రహాల సవాళ్ళతో ఏమైనా ఉపయోగం ఉందా అని నిలదీశారు. రైతు



రుణమాఫీ ఒక బోగస్ అంటూ విమర్శించారు.ఆరు గ్యారంటీ స్కీమ్‌ల అమలుపై శ్వేత పత్రం విడుదల చేయాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలి

- డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదీన మండల కేంద్రాలు/ నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ పిలుపు
- రాష్ట్రంలో 40 శాతం మంది రైతన్నలకు కూడా అందని రుణమాఫీ: కేటీఆర్
- ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని మాటలు చెప్తుంటే.. మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారు
- అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి
- వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలి
- అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదు
- అందులో భాగంగానే ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 20:** రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ 22వ తేదీన అన్ని మండల కేంద్రాలు/నియోజకవర్గ కేంద్రాల్లో భారత రాష్ట్ర సమితి తరపున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే%ౌ% మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని%ౌ% కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను ఆయోమయానికి, ఆవేదనకు గురి చేయటమేమిటనీ కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు రెండు లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింప చేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికలు కాగానే

వివరాలు 2లో




## ఐక్యతతోనే చిన్న పత్రికల మనుగడ

- సమస్యల సాధనకు కృషి
- టీఎస్ఎండిపిఏ విలీనం
- యూసుఫ్ బాబు,దాస్ మాతంగి

**తొలి అక్షరం/నల్గొండ, ఆగష్టు 20 :**ఐక్యతతోనే చిన్న పత్రికల మనుగడ సాధ్యమని తెలంగాణ చిన్న మధ్యతరహా దిన, మాస పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు, తెలంగాణ చిన్న మధ్యతరహా దిన, పిరియాడికల్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాస్ మాతంగిలు అన్నారు. మంగళవారం రోజున నల్గొండ పట్టణంలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో సంఘం గౌరవ అధ్యక్షులు కోటగిరి దైవాదీనం అధ్యక్షతనజరిగిన తెలంగాణ చిన్న మధ్యతరహా దిన, పిరియాడికల్స్ సంఘం లీడర్స్ మీట్ కు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. చిన్న మధ్యతరహా పత్రికల కొత్త ఎంపానల్ మెంట్, అక్రిడిటేషన్, అప్ గ్రేడ్, ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యల సాధనకు సమిష్టి కృషి చేద్దామన్నారు. దిన పత్రికలకు ప్రతి నెల రెగ్యులర్ యాడ్స్ కు తోడు మ్యాగజైన్స్ కూడా వచ్చేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పెండింగ్ బిల్లుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 2018 తదుపరి దిన పత్రికల అప్ గ్రేడ్ పెండింగ్ ఉందని, ఉన్నతాధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించేందుకు ప్రణాళిక బద్దంగా వ్యవహరిస్తామన్నారు. తాజాగా ఇచ్చిన హైకోర్ట్ తీర్పు మేరకు ఎబీసీడి క్యాటగిరి విషయమై తదుపరి ప్రత్యామ్నాయ పారామీటర్స్ అందరికి అనువుగా ఉండేలా కృషి చేస్తామన్నారు. నాన్ హౌజింగ్ సొసైటి, చిన్న పత్రికల హౌజింగ్ సొసైటితో ఇళ్ల



స్థలాల సమస్యలకు చెక్ పెడతామన్నారు. ఐజేయూ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీల సారథ్యంలో ఆయా సమస్యల సాధనకు సమిష్టి కృషి చేస్తామన్నారు. తెలంగాణ చిన్న మధ్యతరహా దిన మాస పత్రికల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్ మాట్లాడుతూ చిన్న పత్రికల సమస్యల సాధనకు అవిశ్రాంతంగా కృషి చేస్తామన్నారు. అనంతరం సంఘ పెద్దలకు శాలువాలతో ఆత్మీయ సత్కారం జరిగింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అహమ్మద్ అలీ, కలకొండ రామకృష్ణ, కొమరాజు శ్రీనివాసులు, కోటగిరి చంద్ర శేఖర్, చాకిరేవు వెంకటయ్య, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి మక్సుద్, పేర్ల వెంకటయ్య , టీయస్ఎండిపిఏ వైస్ ప్రెసిడెంట్ చిట్యాల శ్రీనివాసరావు, కోటగిరి రామకృష్ణ, సోమవరపు యాదయ్య, భూపతి రాజు, భూపతి లక్ష్మీనారాయణ, ఎండి ఆసిఫ్ అలీ, వీరెల్లి సతీష్ , వీరెల్లి రమణ, ఎండి. అఫ్జల్ ఖాన్, తిరుమణి శ్రీనివాస్, ఫోటో నాగేశ్వరరావు, షౌకత్ అలీ, గఫూర్, షరీఫ్ బాబు, సయ్యద్ పాష, జెల్లా నాగరాజు, ఇమ్మడి సందీప్ యాదా ప్రవీణ్, ఎఎన్ చారి, మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే దసరా పండుగలో ఆలయ్ బలాయ్

- కార్యక్రమానికి రేవంత్ రెడ్డికు ఆహ్వానించిన బండారు దత్తాత్రేయ...

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు20:** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా దసరా పండుగ సందర్భంలో నిర్వహిస్తున్నఅలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరు కావాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానం అందజేశారు. అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఈ ఏడాది అక్టోబర్ 13న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్నట్టు ఫౌండేషన్ చైర్ పర్సన్ విజయలక్ష్మి తెలిపారు.



## పార్టీ మారిన పోచారం, గుత్తాలకు పదవులు..!



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 20:** నిజామాబాద్ జిల్లా బాన్స్‌వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆయనకు రాష్ట్ర సహాయ మంత్రి హెూదా కల్పిస్తున్నట్లు మంగళవారం తెలిపింది. 2014లో తెలంగాణ ఏర్పాటైన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున ఎన్నికైన పోచారం శ్రీనివాసరెడ్డిని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తన క్యాబినెట్ లో వ్యవసాయ మంత్రిగా నియమించారు. 2018లో రెండోసారి బీఆర్ ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత శాసనసభాపతిగా పోచారం శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి రావడంతో పోచారం శ్రీనివాసరెడ్డి.. అన్ని రకాల అవకాశాలు కల్పించిన బీఆర్ఎస్ పార్టీని కాదని పదవుల కోసం హస్తం పార్టీలో చేరారు. తాజాగా ఆయనకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పదవి దక్కింది.

### తెలంగాణ డెయిరీ కార్పొరేషన్ చైర్మన్‌గా గుత్తా

తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్ మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్‌గా గుత్తా అమిత్ రెడ్డి నియమితులయ్యారు. ఈ పదవీ బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ఈ పదవిలో ఆయన రెండేండ్ల పాటు ఉంటారు. ప్రస్తుతం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడే గుత్తా అమిత్ రెడ్డి. 2014లో జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికైన గుత్తా సుఖేందర్ రెడ్డి.. తర్వాత తెలంగాణ అభివృద్ధి కోసం టీఆర్ఎస్ పార్టీలో చేరారు. తదుపరి తొలుత తెలంగాణ శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన గుత్తా సుఖేందర్ రెడ్డిని మండలి చైర్మన్‌గా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన తర్వాత తాను శాసనమండలి చైర్మన్‌గా ఏ పార్టీలోనూ చేరబోనని చెప్పారు. కానీ, ఆయన కొడుకు గుత్తా అమిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఆయనకు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ పదవి దక్కింది.





## ఐటి రంగానికి పునాదులు వేసిన మహానీయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ...

తొలి అక్షరం/హైదారాబాద్, ఆగస్టు 20: మంగళవారము రోజున స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ఆధునిక భారత కీర్తి ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి దేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీని మంత్రి సీతక్క కొనియాడారు.

## సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 20 : రాఖీ పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ సీఎం నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎంపీ కడియం కావ్యకు రాఖీ శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అక్కా చెల్లెమ్మలకు సీఎం రేవంత్ రెడ్డి రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన శాసన మండలి సభ్యులు, సిఎం, డిప్యూటీ సీఎంతో ములాఖాత్...



తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు20: శాసనమండలి సభ్యులుగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ కోదండరాం, ఆమెర్ అలీ ఖాన్, మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు మర్యాదపూర్వంగా కలిశారు. నూతన ఎమ్మెల్సీలను సీఎం, డిప్యూటీ సీఎంలు అభినందించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మందుల సామేల్, రేకులపల్లి భూపతిరెడ్డి కూడా భేటీలో పాల్గొన్నారు.

## ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రైతు రుణమాఫీ కోసం రూ.40 వేల కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని%ా% కానీ కేబినెట్ మాత్రం కేవలం 31 వేల కోట్లకు మాత్రమే అనుమతిచ్చిందన్నారు. ఇక బడ్జెట్లో 26 వేల కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపి రైతులను మోసం చేసే కార్యక్రమం చేశారన్నారు. బడ్జెట్ లో కేటాయించిన రూ. 26 వేల కోట్లలో నుంచి కేవలం 18 వేల కోట్ల రూపాయలే ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచింది తీవ్రంగా మండిపడ్డారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి%ా% మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురి చేసిన విధంగా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ 9 లోగా రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ తర్వాత ఆగస్టు 15 అంటూ మరోసారి మాట తప్పారని కేటీఆర్ మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు పెట్టి రైతులకు రుణమాఫీ అందకుండా చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు. లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చేందుకే ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతన్నలకి ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు భారత రాష్ట్ర సమితి తరపున ప్రభుత్వం పైన పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# దక్షిణ మధ్య రైల్వే జీఎంను కలిసిన ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- కాజీపేట టౌన్ స్టేషన్‌ను పూర్తి స్థాయి స్టాపింగ్ స్టేషన్‌గా మార్చేందుకు కృషి చేయాలి
- కాజీపేట రైల్వే స్టేషన్లలో ప్రజల రాకపోకల దృష్ట్యా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఎస్కలేటర్లతో కూడిన మరో రెండు ప్లాట్‌ఫారమ్‌లను ఏర్పాటు చేయాలి

తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 20 : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మెనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమావేశం అయ్యారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేయాలని జీఎంకు వినతి పత్రం అందజేశారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అనేక రైల్వే పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని సత్వరమే పూర్తి చేయాలని వారు కోరారు. కాజీపేట, వరంగల్ స్టేషన్లు రెండూ భారతీయ రైల్వేలో చాలా ముఖ్యమైన స్టేషన్లు, అవి రైల్వేలోని ఉత్తర, దక్షిణ భారతదేశ భాగాలను కలిపే బహుళ దిశల రైలు ట్రాఫిక్‌తో వ్యవహరిస్తాయని వారు పేర్కొన్నారు. ప్రధానంగ కాజీపేట స్టేషన్ అభివృద్ధిలో భాగంగా అదనపు ప్లాట్‌ఫారమ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో ప్రజల రాకపోకల దృష్ట్యా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఎస్కలేటర్లతో కూడిన మరో రెండు ప్లాట్‌ఫారమ్‌లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. కాజీపేట టౌన్ స్టేషన్‌ను పూర్తి స్థాయి స్టాపింగ్ స్టేషన్‌గా మార్చేందుకు కృషి చేయాలని అభ్యర్థించారు. కాజీపేటలో 3000 మందికి పైగా రైల్వే ఉద్యోగులు, వైద్య సహాయం అవసరమయ్యే రిటైర్డ్ ఉద్యోగస్తులు సమాన సంఖ్యలో ఉన్నారని వారందరి కోసం కాజీపేటలో రైల్వే సబ్-డివిజనల్ హాస్పిటల్ అభివృద్ధి చేయడంతో పాటు అదనపు సిబ్బంది, అదనపు సౌకర్యాలు, నిపుణులైన వైద్యులతో పూర్తిస్థాయి సబ్ డివిజనల్ ఆసుపత్రిని ప్రారంభించేందుకు మరిన్ని నిధులు కేటాయించాలని, ఈ అభివృద్ధి కార్యకలాపాలను వేగవంతం చేయాలని కోరారు. రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్ /ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్ కొత్త భవనం ఏర్పాటుతో పాటు కమ్యూనిటీ హాల్ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ రెవెన్యూ డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌లో అనేక డివిజన్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని ఇక్కడ నుండి అధిక సంఖ్యలో అధికారులు హైదరాబాద్, విజయవాడ లకు వెళతారు. ఈ రైల్వే స్టేషన్ చుట్టూ దాదాపు 60 గ్రామాలు ఉన్నాయని, ప్రజలు, ముఖ్యంగా వ్యాపారవేత్తలు హైదరాబాద్, తిరుపతికి తరచుగా ప్రయాణిస్తుంటారు. దీనిని పరిశీలించి, పద్మావతి ఎక్స్‌ప్రెస్‌ను స్టేషన్ ఘన్‌పూర్‌లో రెగ్యులర్‌గా ఆగేవిధంగా చూడాలని కోరారు. నష్కల్ నుండి హసన్ పర్తి, నష్కల్ నుండి చింతలపల్లి వరకు రెండు మార్గాల్లో రైల్వే బైపాస్ లైన్ లను నిర్మించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, మరోవైపు వరంగల్ పట్టణ ప్రాంతం గుండా వెళ్లే రైల్వే బైపాస్ మార్గం వలన పట్టణా భివృద్ధికి అడ్డంకిగా మారే ప్రమాదం ఉందని జీఎంకి దృష్టికి తీసుకువెళ్లి, దీనికి ప్రత్యామ్నాయంగా అలైన్ మెంట్ లో మార్పుచేసి మరో మార్గములో రైల్వేలైన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. దక్షిణ మధ్య రైల్వేలో మరో డివిజన్ ఉండేలా కాజీపేట డివిజన్‌ను ఏర్పాటు చేయడంలో అన్ని సమర్థన, ప్రయోజనం ఉందని, ఈ అంశాన్ని పరిశీలించి కాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చెయాలని కోరారు. అనంతరం రైల్వే సబ్ డివిజన్ హాస్పి టల్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించిన జీఎం ఆస్పత్రి అభివృద్ధి పనుల కోసం రూ.1.75 కోట్లు మంజూరు చేసినట్లుగా తెలియజేసారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్‌లో అదనపు ఫ్లాట్ ఫారమ్ ల ఏర్పాటు విషయంలో సానుకూలంగా స్పందించిన జీఎం త్వరలో అదనపు ఫ్లాట్ ఫారమ్ ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంటా మన్నారు. కాజీపేట టౌన్ స్టేషన్ వెయిటింగ్ హాల్ టాయిలెట్స్ నిర్మాణ పను లు చేపడతామని జీఎం తెలిపారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పా టుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని రైల్వే బోర్డుకు అందజే యడం జరిగిందని, రైల్వే బోర్డు నిర్ణయం మేరకు త్వరలోనే డివిజన్ ఏర్పాటుకు చర్యలు చేపడతమన్నారు. పద్మావతి ఎక్స్‌ప్రె స్‌ను స్టేషన్ ఘన్‌పూర్‌లో రెగ్యులర్‌గా ఆగేవిధంగా ప్రతిపాదనను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. నష్కల్ నుండి హసన్ పర్తి వరకు, నష్కల్ నుండి చింతలపల్లి వరకు రెండు మార్గాల్లో రైల్వే బైపాస్ లైన్ మార్గాలకు ప్రత్యామ్నాయ ఏర్పాటును పరిశీలిస్తామని రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. ఈ విషయాలపై సమీక్షించి, తక్షణ చర్యలు చేపడతా మని జీఎం హామీ ఇచ్చారని, తన అభ్యర్థనలపై రైల్వే జీఎం సానుకూలంగా స్పందించి నందుకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధన్యవాదాలు తెలియజేశారు.





# భూపాలపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు

తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 20 : భూపాలపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పరిశీలనకు ముఖ్య అతిథిలుగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. మొదటగా రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి దేవాలయంకు చేరుకుని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 12.15 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామం మీదుగా తిరుమలగిరి గ్రామ శివారులోని శ్రీ బుగులోని వేంకటేశ్వరస్వామి గుట్ట, పాండవుల గుట్టకు చేరుకుని అక్కడి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ రెండు గుట్టలను కలుపుకొని ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయడం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు, పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పాండవుల గుట్ట, బుగులోని గుట్టకు వివిధ గ్రామాల నుండి వచ్చే రహదారులను అభివృద్ధి చేయడం తదితర సౌకర్యాలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం గణపురం మండలం మైలారం గ్రామంలోని గుహలను పరిశీలించి, అక్కడి నుండి గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువును పరిశీలించి, చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం, అవసరమైన సదుపాయాలు కల్పన, తదితర అంశాలపై చర్చించారు. గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్ళు ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ కార్యక్రమంలో పాల్గొని ఎంపీ డా. కడియం కావ్య ప్రసంగించారు. భూపాలపల్లి జిల్లా త్వరలో టూరిజం హబ్ మరబోతుందని అన్నారు. జిల్లాలోని వారసత్వ సంపదను కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని అన్నారు. అన్ని వనరులకు నిలయంగా ఉన్న భూపాలపల్లిని, ఇండస్ట్రీయల్ హబ్ గా అభివృద్ధి జరుగబోతుందని పేర్కొన్నారు. కేంద్ర నుండి ప్రత్యేక నిధుల తీసుకువచ్చి భూపాలపల్లి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సింగరేణి ప్రైవేటీకరణ జరగబోనవ్వమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కె ఆర్ నాగ రాజు, జిల్లా కలెక్టర్, పర్యాటక శాఖ జీఎం తో పాటు అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# ఆపద వస్తే అండగా ఉంటా..

- బాధిత కుటుంబాలకు భరోసా సీఎంఆర్ఎఫ్ చెక్కులు
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

తొలి అక్షరం/హుజురాబాద్, ఆగస్టు20: హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి ఆపద ఎదురైన వారికి అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం వివిధ కారణాలు వల్ల అనారోగ్యంతో చికిత్స పొందిన బాదిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా కొంత భరోసాగా ఉంటుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికి ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రులతో సంబంధం లేకుండా ఎక్కడైనా సరే పూర్తిస్థాయిలో ఉచిత వైద్యాన్ని అందిస్తే బాగుంటుందన్నారు. అలాగే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని వెంటనే పూర్తిస్థాయి సిబ్బందిని ఆసుపత్రిలో కేటాయించాలని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఎల్లప్పుడు ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఎమ్మెల్యే దంపతులు శాలిని కౌశిక్ రెడ్డిలు లు స్వయంగా గడపగడపకు తిరుగుతూ 59 చెక్కులు రూ,14,1000 పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, ముత్యంరాజు, తాళ్లపల్లి శ్రీనివాస్, కేసిరెడ్డి నరసింహారెడ్డి లావణ్య, మొలుగు పూర్ణచందర్, రమాదేవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## లక్నవరం చెరువును సందర్శించిన మంత్రులు జూపల్లి, సీతక్క..




తొలి అక్షరం/ములుగు జిల్లా, ఆగస్టు20: మంగళవారం గోవిందరావు పేట మండలం బస్సాపూర్ గ్రామం లోని లక్నవరం చెరువును రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తొ కలసి సందర్శించి, బోటింగ్ చేశారు. లక్నవరం ఐర్లాండ్ లోని ఉడెన్ కారేజీలను పరిశీలించారు. పర్యాటకుల వసతుల గురించి అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్పి షభరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు, జిల్లా మండల అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై దుమారం

(మొదటి పేజీ తరువాయి)

అలాగే పట్టణాల్లో మరుగునపడి ఉన్న మెరికల్లాంటి క్రీడాకారులను వెలికితీస్తామని, త్వరలో ప్రారంభంకానున్న యంగ్ ఇండియా తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీలో వారికి శిక్షణ ఇప్పించి, అంతర్జాతీయ వేదికలపై దేశానికి మెడల్స్ తెచ్చేవారుగా తయారుచేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు కోరిక మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పలువురు క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందజేశారు.

# పాపన్నపేట నూతన తహశీల్దారుగా సతీష్ కుమార్



తొలి అక్షరం/పాపన్నపేట,ఆగస్టు20: పాపన్నపేట తహశీల్దారుగా సతీష్ కుమార్ మంగళవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.కాగా ఇదివరకు అల్లాదుర్గం మండలంలో విధులు నిర్వహించి బదిలీపై పాపన్నపేటకు వచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

# బాధిత కుటుంబానికి సహాయం అందించిన యంగ్ స్టార్ యూత్



తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు20:పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో నివసిస్తున్న దుడ్డు యాకమ్మ కుమారుడు కొద్ది రోజుల క్రితం మృత్యువాత పడడం జరిగింది.ఆ బాధిత నిరుపేద కుటుంబానికి యంగ్ స్టార్ యూత్ చేదోడుగా నిలుస్తూ తమకు తోచిన విధంగా 50 కిలోల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సాయి రేవంత్,ఉప అధ్యక్షుడు దేవేందర్,కోశాధికారి శేఖర్,కమిటీ సభ్యులు రాజు కుమార్, సాయి,రోహిత్,వినయ్,వంశిక్రిష్ణ, రాధాకృష్ణ, వరుణ్, నితిన్, ప్రణీత్,ప్రవీణ్,రాకేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో స్వచ్ఛమైన సంకల్పం




తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు20: గ్రామాల్లో స్వచ్ఛ సంకల్పం పటిష్టంగా అమలవుతున్నది.అధికారుల పర్యవేక్షణతో పంచాయతీ కార్మికులు ప్రతి రోజూ గ్రామాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుతున్నారు.సేకరించిన చెత్తాచెదారాన్ని పంచాయతీ ట్రాక్టర్‌లో డంప్‌యార్డుకు తరలిస్తూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నారు. గతంతో పోలిస్తే ప్రజల భాగస్వామ్యం పెరిగింది. అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటిస్తూ పారిశుధ్య పనులతో పాటు డ్రైనేజీ నిర్మాణాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.నిత్యం ఆయా గ్రామాల్లోని కార్యదర్శులు వీధులగుండా తిరుగుతూ పంచాయతీ సిబ్బందితో పరిసరాలు శుభ్రం చేయిస్తున్నారు.పారిశుధ్య సిబ్బంది పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారు.వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు వినోద్ కుమార్ యాకయ్య అనిత భద్రమ్మ గ్రామాల్లోని ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నారు.

# ఆర్టీసీ బస్టాండు ఉన్నా,లేనట్టే

తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు20: మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో గల స్థానిక ఆర్టీసీ బస్టాండ్ మరమ్మతులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.చీకటి పడితే చాలు బస్టాండు కటిక చీకటిలో ఏమి కనబడలేని పరిస్థితిలో విద్యుత్తు దీపాలు లేక ప్రయాణికులు బస్టాండ్ లో ఉండలేని పరిస్థితి చోటుచేసుకుంది.బస్టాండ్ లోపల వర్షం వస్తే మొత్తం బురదమయం కావడంతో బస్సులు కూడా లోపటికి వెళ్ళలేని పరిస్థితి,ప్రయాణికులు కూడా నిల్చోలేని పరిస్థితి చోటుచేసుకుంది.చేసేది ఏమి లేక బస్సు డ్రైవర్లు రోడ్డు ప్రక్కనే ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. ప్రయాణికులు కూడా రోడ్డుకు ఇరువైపులా నిలబడుచున్నారు. హైవే పక్కన ఉండడం వలన ఏ సమయంలో ఏం జరుగునో రోడ్డుమీద వచ్చిపోయే వాహనాలను చూస్తే ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నాము అని చెప్పుకొచ్చారు.



# తొర్రూర్ డివిజన్ పరిధిలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు







తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), ఆగస్టు20: తొర్రూర్ పట్టణ కేంద్రంలోని మండలలో,గ్రామాలలో రక్షాబంధన్ పర్వదినాన వేడుకలను ప్రజలు అత్యంత ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ పండుగని ఉద్దేశించి ఈ సందర్భంగా తొలి అక్షరం తెలుగు దినపత్రిక రాష్ట్ర బ్యూరో,అనువంశిక ఆయుర్వేదిక్ వైద్యుడు పస్తం సాంబ మాట్లాడుతూ.....అన్నా చెల్లెల అనురాగానికి నిదర్శనం రాఖీ పౌర్ణమి అని అన్నారు.సాక్షాత్త భూమాతే అన్నిచోట్ల ఉండి మనకు ఆలోచన మనకు సలహాలు ఇవ్వడానికి అక్కగా చెల్లిగా అమ్మగా జన్మలెత్తి మనల్ని ఎంతో ఆదరిస్తూ మనల్ని ముందుకు నడిపిస్తున్న మా ఆడబిడ్డలు అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు. సోమవారం తెల్లవారుజాము నుండి అక్క చెల్లెలు తమ సోదరులకు రాఖీలు కట్టి వారు ఆయుఆరోగ్యలతో సుఖ సంతోషాలతో తులతూగాలని అకాంక్షిస్తూ సందర్భంగా తమ తమ సోదరులకు రాఖీలు కట్టిన కలకాలం తమకు రక్షగా ఉండాలని వారు ఆకాంక్షించారు.తమకు రాఖీలు కట్టిన సోదరీమణులకు సోదరులు తమ శక్తివరకు కానుకలు అందజేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.కలకాలం వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.రాఖీ పండుగను పురస్కరించుకొని సోమవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని రాఖీలు అమ్మే దుకాణాలు వినియోగదారులతో సందడిగా కనిపించాయి. అదేవిధంగా మిఠాయి దుకాణాలు కూడా పెద్ద ఎత్తున వినియోగదారులతో కలకల్లాడాయి.రాఖీలు కట్టి తమ సోదరులకు మంగళహారతులు ఇచ్చి సోదరీమణులు రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా మెదక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



తొలి అక్షరం/ పాపన్నపేట, ఆగస్టు20: యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం పాపన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఏడుపాయల కమాన్ వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు ఆయన చేత కేక్ కట్ చేయించారు.అనంతరం వారు రమేష్ గౌడ్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ రాథోడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,ఉపాధ్యక్షులు దుర్గేష్, పంతుల సంతోష్,ప్రధాన కార్యదర్శులు మిన్ పూర్ నాగరాజు,లక్ష్మణ్,పాపన్నపేట పట్టణ అధ్యక్షులు విఠల్,శ్రీమాన్ రెడ్డి,నాగేశ్ ఆబేద్ హుస్సేన్, సత్యానందం,సాయిబాబా,లక్ష్మణ్,యాదగిరి బాలు తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్ కాలువను ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలి

తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు20: పర్వతగిరి మండల కేంద్రంలోని పెద్ద చెరువు నుండి కల్లెడ గ్రామంలో వున్న భూములలో పంటలు పండించడానికి ఆ గ్రామంలో ఉన్న ఊరు చెరువుకి నీరు అందించే దిశగా సుమారుగా గత 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినటువంటి కెనాల్ కాలువను గ్రామ పెద్దలుగా చలామణి అయ్యే పెద్ద మనిషి కొంతమంది భూ అక్రమ దారులు కబ్జా చేసి రైతులకు నష్టం కలిగేవిధంగా చేశారని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు పర్వతగిరి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అనిల్ రావు మాట్లాడుతూ...గత పది సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి అండదండలతో రెవెన్యూ ఇతరత్రా అధికారులను వలలో వేసుకొని అనేక విధాలుగా భూములను లాక్కొని,ఎస్సారెస్పీ కాలవను సుమారుగా ఎనిమిది వందల మీటర్లు కాలువను సైతం కబ్జా చేసి లేఅవుట్లుగా మార్చి గజాల చొప్పున భూములను అమ్ముకుని లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు.లేఅవుట్ పర్మిషన్ ఇచ్చిన అధికారి పైన కూడా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు నీరు అందించే కెనాల్ కాలువలతో పాటు ప్రభుత్వ భూములను నిజాయితీ పరులుగా చెప్పుకునే మాజీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రి మొదటగా భూములను అక్రమార్కులకు పట్టా చేయించి తన పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకున్న దాఖలు కూడా ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు.వీరికి సహకరించిన అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ నీచ రాజకీయ నాయకులు ఇంకా అధికార బలం అంగ బలం ఉందని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు.ఈ భూకబ్జాదారుల పైన చర్యలు తీసుకొని రైతులకు ప్రజలకు న్యాయం జరిగే చూడాలని అనిల్ రావు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రామకృష్ణ చంద్రమౌళి కవి విశ్లేషకులు




తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), ఆగస్టు20: బాల్యం నుంచే కవితలు రాస్తున్న వీరు గడచిన 55 సంవత్సరాలలో 7వేలకు పైగా కవితలు రాశారు. అందులో చాలావరకు వివిధ దిన,వార,మాస పత్రికలలో వివిధ సంస్థల కవితా సంకలనాలలో ప్రచురించ బడ్డాయి.కొన్ని ఆకాశవాణిలో ప్రసారం అయినాయి.వీరి కవితా సంపుటాలు చంద్రమౌళి చంద్రికలు,చంద్రమౌళి భారతం,జాతీయ,రాష్ట్ర స్థాయిలో ఉగాది పురస్కారాలు అందుకున్నాయి.డా. సి.నారాయణ రెడ్డి ప్రియ శిష్యులు అయిన వీరు తక్కువ నిడివి గల కవితలు రాయడానికి ఇష్ట పడతారు.సరదాకి కొన్ని మినీ కథలు కూడా రాశారు.వృత్తి రీత్యా వీరు రాష్ట్ర వ్యవసాయ శాఖకి 34 సంవత్సరాలు వివిధ హోదాలలో సేవలు అందించి 10 సంవత్సరాల క్రితం పదవీ విరమణ చేశారు. విశ్రాంత జీవితం సాహితీ సేవలో మరింత ఉత్సాహంగా గడుపు తున్నారు.వర్ధమాన కవులని ప్రోత్సహించే క్రమంలో వారు రాసిన పుస్తకాలకి విశ్లేషణలు,ముందు మాటలు రాయడం వీరి దినచర్యలో ఒక భాగం. సెయింట్ పాయిస్ వుమెన్ కాలేజ్ ఫర్ డిగ్రీ,పి.జి కి వీరు సలహాదారు.జంట నగరాలలో ఉన్న వివిధ సాహితీ సంస్థలకు వివిధ హోదాలలో వీరు సేవలు అందిస్తున్నారు.వందకి పైగా సాహిత్య సంస్థలు వీరి సాహితీ సేవలకి గుర్తింపుగా అనేక సందర్భాలలో పురస్కారాలు అందజేశాయి.

# రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి పి.వాహిని మీడియా సమావేశం



తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు20:దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి పి వాహిని మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో భాగంగా వారు మాట్లాడుతూ...దంతాలపల్లి మండల కేంద్రంలో ఇప్పటివరకు రెండు లక్షల లోపు ఉన్న రైతు కుటుంబాలకు రుణమాఫీ జరిగిందని,రెండు లక్షల లోపు ఉన్న రైతు కుటుంబాలు (ఒక రేషన్ కార్డు కి ) రుణమాఫీ జరగని వారు ఎవరైనా ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించవలసిందిగా వారు సూచించడం జరిగింది. రెండు లక్షల పైన ఉన్న రైతు కుటుంబాలకు తదుపరి విడతల్లో రుణమాఫీ జరుగుతుంది.కావున రైతులేవరు ఆందోళన చెందవద్దని వారు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు,రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 28 నుండి 30 వరకు మండల స్థాయి ఎస్జిఎఫ్ క్రీడల పోటీలు



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), ఆగస్టు20: మండల కేంద్రమైన టేక్మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈనెల 28 నుండి 30 వరకు మండల స్థాయి (ఎస్ జిఎఫ్) స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల ఇన్చార్జ్ పిడి దాసరి మధు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ....మండల స్థాయి క్రీడలు ఈనెల 28న ఖోఖో అండర్ 14,అండర్ 17,బాలికలకు,29న అండర్ 14,అండర్ 17,ఖోఖో బాలురకు 30వ తేదీన అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు వాలీబాల్ నిర్వహించడం జరుగుతుందన్నారు.అండర్ 14,వయస్సు 01-01-2011 అండర్ 17, వయస్సు 01-01-2008 ఉండాలని తెలిపారు.వివిధ పాఠశాలల నుండి పాల్గొనే క్రీడాకారులు తమ పాఠశాల నుండి బోనఫైడ్,ఆధార్ కార్డు జిరాక్స్ తెచ్చుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టేక్మాల్ ప్రధానోపాధ్యాయులు,రాజేంద్రప్రసాద్,పీడీలు గజేంద్రుల నర్సింలు శ్రీవిద్య,కళ్యాణి,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు రేవంత్ మృతి పై జాప్యం చేయకుండా వెంటనే దోషులను గుర్తించాలి

## - తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య

తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు20: వరంగల్ జిల్లా లోని పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కొల్లూరి రేవంత్ కుమార్ హైదరాబాదులోని సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జూన్ 8వ తేదీన అనుమానాస్పందంగా మృతి చెందిన సంఘటనపై పోలీసులు జాప్యం చేయకుండా విచారణ చేసి దోషులను గుర్తించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మృతుని తండ్రి కొల్లూరి నాగరాజు తన కుమారుని మృతిపై అనుమానాలు ఉన్నాయని విచారణ చేసి న్యాయం చేయాలని బాలనగర్ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి విచారణలు జరపకుండా జాప్యం చేస్తున్నారు.ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తక్షణమే నిందితులను గుర్తించే విధంగా పోలీస్ శాఖ వారికి ఆదేశాలు జారీ చేయాలని జన్ను నరసయ్య ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.

# భారత్ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - యూనిటీ ఆఫ్ మాల తిరుమలాయపాలెం మండల కమిటీ పిలుపు

తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు20: యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా కమిటీ నాయకులకు పిలుపుమేరకు ఆగస్టు 21న ఎస్సీ కులాల వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని నిరసిస్తూ...తీర్పును మళ్ళీ పరిశీలించాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఉన్న మాల సంఘాలు బందును ప్రకటించడం జరిగింది.ఈ బందును మాల సామాజిక వర్గం మొత్తం కూడా ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు గా పాల్గొని 341 ఆర్టికల్ ను యధా విధంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ ఉద్యమాలు చేయాల్సిన అవసరం మాల జాతి బుజాస్కందాల మీద ఉన్నది జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపులను విజయవంతం చేయుటకు అన్ని మండల కేంద్రాలలో, జిల్లా సెంటర్లలో,అన్ని రకాల వ్యాపార సంస్థలను,దుకాణాలను,సూపర్ మార్కెట్ షాపులను అన్నిటిని బందు పెడుతూ స్తంభింప చేయాలిని కోరుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపునిచ్చింది.ఈ బందును విజయవంతం చేయుటకు ఉదయం నుండే బందులో ప్రతి ఒక్కరు పాల్గొనాలని యూనిటీ ఆఫ్ మాల తిరుమలాయపాలెం మండల అధ్యక్ష, కార్యదర్శులు గుజ్జ రామకృష్ణ, దామళ్ళ ఉపేందర్ మండల సోదరులకు పిలుపునివ్వడం జరిగింది.మండలంలో ఉండబడినటువంటి అన్ని వర్గాల వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థలు,కరస్పాండెన్స్ ప్రిన్సిపాల్స్,ప్రైవేట్ వైద్య రంగాల సంస్థల మేనేజ్మెంట్స్ వారందరూ కూడా ఈ బందుకు సహకరించాలని బందును పాటించాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి విజ్ఞప్తి చేస్తుంది.ఈ కార్యక్రమంలో కమటం లక్ష్మణ్,గుజ్జ సతీష్,చిట్టి మల్ల బద్రి,సందు రాజు తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ జన్మదిన వేడుకలు

**- పలు గ్రామాల నుండి భారీగా**

**- బిఆర్ఎస్ నాయకులు సాల్వలు తో సత్కరించారు**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు20:** మాజీ మంత్రివర్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పడమటిగూడెం బిఆర్ఎస్ శ్రేణులు డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శ్రీ డి.ఎస్ రెడ్యా నాయక్ జన్మదిన సందర్భంగా పడమటి గూడెం గ్రామ బిఆర్ఎస్ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పడమటిగూడెం మాజీ ఎంపిటిసి పాతూరి రమేష్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీశైలం , పడమటి గూడెం గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు దారం వేదయ్య ,మాజీ సర్పంచ్ మేకల వెంకన్న , మాజీ ఎంపీటీసీ భూక్య స్వామి నాయక్ మరియు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భూక్య వీరు నాయక్, కుంబాల లింగయ్య పాతూరి వెంకట్ రెడ్డి ,అలవాల యాకాన్న, భూక్య బద్రు నాయక్, భూక్యా లక్ పతి,ఎస్ .కే బాబు, జక్కుల యాకన్న ,గుగులోతు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు

**- పలు హాస్పిటల్‌లో పండ్లు పంపిణీ**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు20:** మండలంలో రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కటింగ్ చేసి, స్వీట్లు అరటి పండ్లు పలువురికి పంపిణీ చేసి రాజీవ్ గాంధీ జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ నోరు తీపి చేసుకున్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ మాట్లాడుతూ..ఆనాటి మహనీయుడైన రాజీవ్ గాంధీ నేతృత్వంలో జరిగిన అద్భుతమైన కట్టడాలు గానీ నగరాలు గాని రోడ్ల నిర్మాణాలు ఇంతవరకు కూడా చెక్కుచెరగని పనుల నిలిచాయి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి ఎంతో కష్టపడి నిలకడగా కాంగ్రెస్ పార్టీలో నిలిచిన కార్యకర్తలకు ముందు రానున్న సర్పంచి ఎన్నికల్లో,ప్రజలలో గుర్తింపు ఉన్న నేతకు టిక్కెట్లు ఇప్పించి ప్రజల మన్నన ఉండేలా కార్యకర్తలతో కలిసి ఎలక్షన్లో పలు హోదాల్లో నిలిచిన అభ్యర్థులను గెలుపొందేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సహాయ సహకారాలతో ఎలక్షన్లో గెలిపించాలని, ఐదేళ్లు ప్రజలకు మంచి చేసే భాగ్యన్ని కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దసరు.కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాస రోజు రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి ఏరా నాగి రమేష్, అల్వాల శ్రీనివాస్, పెద్ద నాగారం రఫీ పాషా, వెంకన్న, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులురామకృష్ణ, మధుకర్, మైబు ఖాన్, ఉప్పలయ్య, చిర్ర సతీష్ గౌడ్, యాదగిరి, కాసా యాకయ్య, రేఖ అనిల్. అశోక్ రెడ్డి, మున్వర్, బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ సేవలు మరువలేనివి

**- ఘనంగా జయంతి వేడుకలు**

**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు20:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి రాజీవ్ గాంధీ సేవలను మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన రాజీవ్ జయంతి వేడుకలను ఘనంగా క నిర్వహించారు.ఈ సందర్భంగారాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి తన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీ రంగంలో భారత దేశాన్ని ప్రపంచంలో మొదటి స్థానంలో నిలవడానికి రాజీవ్ సేవలు నేటికీ మరువలేని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ పెరమాండ్ల గుట్టయ్య గౌడ్, జిల్లా నాయకులు దాసరి ప్రకాష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిమద్ది రాజేష్, మాజీ సర్పంచ్ నరేష్, ప్రకాష్, అశోక్ సాయి, లచ్చిరాం పాల్గొన్నారు.




# మహిళల భద్రతకు భరోసా పోలీస్‌ల కర్తవ్యం

**- తొర్రూర్ డీఎస్పీ సురేష్ - సైబర్ క్రైమ్, ట్రాఫికింగ్ మత్తు పదార్థలపై విద్యార్థులకు అవగాహన సదస్సు**






**తొలిఅక్షరం/నెల్లికుదురు,ఆగస్టు20:** మహిళా భద్రత పోలీసుల కర్తవ్యమని తొర్రూర్ డీఎస్పీ సురేష్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేక ఐపిఎస్ ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో స్థానిక అమూల్య గార్డెన్ లో స్థానిక ఎస్సై రమేష్ బాబు నేతృత్వంలో జరిగిన సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల,మోడల్ స్కూల్,ప్రభుత్వ జూనియర్ కళాశాల జడ్పీఎస్ స్స్ స్కూల్,విద్యార్థులకు అవగాహన సదస్సును మహబూబాబాద్ షి టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబర్ క్రైమ్ సీఐ జగదీష్ ,షి టిం ఎస్సై సునంద,అవగాహన కల్పిస్తూ డీఎస్పీ సురేష్ మాట్లాడతూ....విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అన్ లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యనుపరిష్కరించుకోవాలని చూసించారు.దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100, షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని,ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టి-టి సేఫ్ఆఫ్ (ట్రవేఎల్ సేఫ్)ను ప్రతి ఒక్కమహిళ ఉపయోగించుకోవాలని కోరారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకొవాలని ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని సూచించారు.షీ టీం ను సంప్రదించడానికి క్యూ ఆర్ కోడ్ విధానాన్ని ఫేస్ బుక్కు ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ ను ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియ జేశారు. పోలీసులు నిర్వహించిన కళాజాత విద్యార్థులను ఆకట్టుకున్నాయి.మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930,డయల్ 100, ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 1500 మంది విద్యార్థినీలకు అవగాహన కల్పించగా ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు.ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని,షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ కు 8712656935, 7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకోవటంజరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది ఎఎస్సై ఆనందం, పీసీ పార్వతి,కానిస్టేబుల్స్ సుప్రజ జయశ్రీ రేణుకా తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ వద్దు..ఐక్యత ముద్దు

**- నేటి భారత్ బంద్ ను విజయవంతం చేయండి**

**- మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్**



**తొలి అక్షరం/ నెల్లికుదురు,ఆగస్టు20:** వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు అనే నినాదంతోనే ముందుకు వెళుతుందని మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ పిలుపునిచ్చారు.మంగళ వారం అయన తొలి అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ.. బిజెపి కుట్రలో భాగమే ఎస్సివర్గీకరణ జరుగుతుందని ఆరోపించారు.నేటి భారత్ బంద్ ను విజయవంతం చేయాలని పిలుపు నిస్తూ ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆగస్టు ఒకట వ తారీఖున సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తులతో కలిసి ఎస్సి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని రాష్ట్రాలకు బాధ్యత అప్పగించి ఎస్సీలను వర్గీకరించే హక్కు రాష్ట్రాలకు ఉంది అని చెప్పడం వెనక సాక్షాత్ బిజెపి నరేంద్ర మోడీ కుట్ర ఉందని ఆరోపిస్తూ ,ఈవిషయం తెలుసుకోలేని యావత్ మా జాతిని తెలుసుకోలేని పరిస్థితుల్లో ఉన్న దళిత జాతి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బోధించు సమీకరించు పోరాడు అనే నినాదాన్ని పెట్టి దళితులంతా సంఘటితంగా కావలసిన సమయం ఆసన్నమైందన్నారు.దళిత రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని చెబితే కొంతమంది రాజకీయ నాయకులు వారి స్వార్థ ప్రయెజనాలకోసం అన్నదమ్ముల వలె ఉన్న మన మాల మాదిగలను విడదీసి పాలించాలనే కుట్రతో ఉన్న విషయం ఇప్పటికీ గ్రహించలేని నా మాల మాదిగ సోదరులరా "వర్గీకరణ వద్దు ఐక్యత ముద్దు " అనే నినాదాన్ని కాపాడుకునే దిశగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మార్చుకొని ఎస్ సీ రిజర్వేషన్ల పెంచే దిశగా ఆలోచించలానే ఈ భారత్ బంద్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటం చేపట్టిందని అన్నారు.ఇందులో భాగంగానే ఈ నెల 21 వ తేదిన జాతీయ మాల మహానాడు ,ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆద్వర్యంలో భారత్ బంద్ కు పిలుపునిచ్చిందన్నారు.మండలంలోని అన్ని రంగాల రంగాలకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ప్రైవేటు వాణిజ్య యజమానులు ఆటోలు కార్మికులు అన్ని రకాల ప్రజలు భారత్ బంద్ కు సహకరించాలని అయన కోరారు.

# ఎంపిటిసి బరిలో పాగా వేసేందుకు స్కెచ్

**- గుగులోతు సుజాత రమేష్ నాయక్**

**- సమర్థత కలిగిన నాయకునిగా పార్టీలో రాణింపు**

**- గత పది ఏళ్లు పార్టీలో ఉంటూ సేవలు**

**- గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడుగా,వార్డు మెంబర్ గా,పార్టీ బలోపేతానికి కృషి**

**- గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీటీసీ గా పోటీ.. స్వల్ప ఓట్లతో ఓటమి**

**- ఎంపిటిసి బరిలో మళ్లీ పోటికి సిద్ధం.. గెలుపే లక్ష్యంగా అడుగులు**

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు20:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయించనుంది. అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం స్టేజ్ గ్రామానికి చెందిన గుగులోతు రమేష్ నాయక్ గత సర్పంచి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ గా గెల్పొందారు.అనంతరం గత ఎంపీటీసీ ఎన్నికలలో వంతడపల- జగ్గు తండా (పెద్దనాగారం స్టేజ్) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గుగులోతు సుజాత రమేష్ నాయక్ పోటీచేసి బీఆర్ఎస్ అభ్యర్థి నాయకి పై స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు. ఓటమి చెందిన ఎక్కడ కృంగకుండా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు. అంతే కాకుండా పెద్దనాగరం స్టేజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సేవలందిస్తూ, గత ఎన్నికల్లో వార్డ్ మెంబర్ గా, కంటెస్టెడ్ ఎంపిటిసి అభ్యర్థిగా, గ్రామ పార్టీ అధ్యక్షుడిగా సేవలందించారు. ఆయనకు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీలో విశిష్ట సేవలు అందిస్తూ, అందరితో మమేకమయ్యే వ్యక్తిగా పేరు సంపాదించారు. దీంతోపాటు డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ ఆశీస్సులతో మరోసారి "ఎంపిటిసి అభ్యర్థిగా" బరిలో నిలుస్తున్నట్లు పార్టీ వర్గాలు, కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నట్లు తెలుస్తుంది. ఈసారి ఎంపిటిసి గా గెలిచి తన సత్తా చాటేందుకు గుగులోతు సుజాత రమేష్ నాయక్ ఉవ్విళ్లూరుతున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, ఆయన సన్నిహితులు, అభిమానులు చర్చించుకుంటున్నట్లు తెలుస్తుంది. గుగులోతు సుజాత రమేష్ నాయక్ కు "వంతడపల- జగ్గు తండా ఎంపీటీసీ గా" కేటాయించడం ద్వారా ప్రతిపక్షాలకు చెక్ పెట్టవచ్చని కాంగ్రెస్ శ్రేణులు, ఆయన సన్నిహితులు చర్చించుకుంటున్నారు.






# శ్రావణ మాసంలో కొండ దిగిన కోడి మాంసం

**- అమాంతం తగ్గిన కోడిగుడ్ల ధరలు**

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు20:** మాంసం ప్రియులకు గుడ్ న్యూస్ గత కొన్ని నెలలుగా కొండెక్కి కూర్చున్న చికెన్ ధరలు దిగొచ్చా యి.గత నెలలో కిలో చికెన్ రూ.280 నుంచి రూ.300 వరకు పలికిన సంగతి తెలిసిందే.దీంతో చికెన్ రేట్లు చూసి సామాన్యుడు తినలేక గుటకలు మింగి సరిపెట్టుకున్నాడు.శుభకార్యాలు,పంక్షన్లకుకూడా అత్యవసరం అయితే తప్ప చికెన్ కొనలేని పరిస్థితి.ఇలా ఈ ఏడాది ప్రారంభం నుంచి చికెన్ రేట్లు చుక్కలు చూపిస్తూనే వచ్చాయి.కానీ అనూహ్యంగా ఈ నెల మొదటి వారం నుంచి చికెన్ ధరలు రోజురోజుకు పతన మవుతూ వచ్చాయి.అందుకు కారణం లేకపోలేదు.ప్రస్తుతం శ్రావణ మాసం కావడంతో ఈ నెలంతా పూజలు,వ్రతాలు ఇతర కార్యక్రమాలతో మహిళలు యమ బిజీగా ఉంటారు.దీంతో మహిళలు మాంసా హారాన్ని ఇంట్లోకి రానివ్వరు.మగవారు నేరుగా చికెన్ కొని ఇంటికి తీసుకెళ్లలేని పరిస్థితి.ఏదో రెస్టారెంట్కి వెళ్లి తినాల్సిందే.దీంతో చికెన్ వినియోగం తగ్గి ధరలు కూడా పడిపోయాయి.మరోవైపు పూజలు,వ్రతాలతో సంబంధం లేని మరి కొందరు మాంసం ప్రియులు ఇదే అదనుగా చికెన్ లాగించేస్తున్నారు. ఆగస్టు 5న కిలో రూ.180 ఉన్న చికెన్ధర ఆగస్టు 11వ తేదీ ఆదివారం నాటికి రూ.150కి పడిపోయింది.ఆగస్టు 17వ తేదీ శనివారం రూ.160గా ఉంది.ప్రస్తుతం శ్రావణమాసం కావడంతో ఆదివారాలతో సహా అన్ని రోజుల్లో దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి.సాధారణంగా నేడు ఆదివారాల్లో గిరాకీ ఎక్కువగా ఉన్నందున ఈరోజు 170 రూపాయలు కేజీ ధర పలికింది.దీంతో మిగతా రోజుల సంగతి ఎలా ఉన్నా.ఆదివారం రాగానేచికెన్ రేట్లు అమాంతం పైకి ఎగబా కుతాయి.కానీ శ్రావణ మాసం కావడంతో అసలు కొనేవారే కరువయ్యారు.దీనిపై చికెన్ సెంటర్యజమానులు మాట్లాడుతూ....త్వరలోనే మళ్లీ చికెన్ ధరలు పుంజు కుంటాయని చెబుతున్నారు.ప్రస్తుతం శ్రావణమాసం కావడం,ఇతర పూజలు ఉన్నందున చికెన్ ధర రూ.150కి తగ్గిందని చెబుతున్నారు.గత నెలలో రూ.280 వరకు ఉందని అన్నారు.ఈ నెల లో వివాహాలు,శుభాకార్యాలు కూడా ఉన్నందున చికెన్ ధర పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.



# ఆగస్టు 21న జరుగు భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

**- మాల మహానాడు నాయకులు పేరం మల్లయ్య**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు20:** ఖమ్మం జిల్లా మాల మహానాడు నగర మాల మహానాడు కమిటీల నాయకులకు కార్యకర్తల ఆధ్వర్యంలో ఆగస్టు 21న ఎస్సీ కులాల వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని పునర్ పరిశీలించాలని కోరుతూ దేశవ్యాప్తంగా బందును ప్రకటించడం జరిగింది.ఈ బందును మాల సామాజిక వర్గం మొత్తం కూడా ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు గా పాల్గొని 341 ఆర్టికల్ ను యధా విధంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ ఉద్యమాలు చేయాల్సిన అవసరం మాల జాతి బుజాస్కందాల మీద ఉన్నది.జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపులను విజయవంతం చేయుటకు అన్ని మండల కేంద్రాలలో జిల్లా సెంటర్లలో అన్ని రకాల వ్యాపార సంస్థలను దుకాణాలను సూపర్ మార్కెట్ షాపులను అన్నిటిని బందు పెడుతూ స్తంభింప చేయాలిని కోరుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపునిచ్చింది.ఈ బందును విజయవంతం చేయుటకు ఉదయం నుండే బందులో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది జిల్లాలో ఉండబడినటువంటి అన్ని వర్గాల వ్యాపారస్తులు పారిశ్రామికవేత్తలు విద్యాసంస్థల కరస్పాండెన్స్ ప్రిన్సిపాల్స్,ప్రైవేట్ వైద్య రంగాల సంస్థల మేనేజ్మెంట్స్ వారందరూ కూడా సహకరించాలని బందును పాటించాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి విజ్ఞప్తి చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ జిల్లా జిల్లా అధ్యక్షులు కొట్టేసుధాకర్ కొరివి దయానంద కుమ్మరి వీరబాబు రాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

**- తెలియజేసిన మరిపెడ మండల బిఆర్ఎస్ నేతలు**







**తొలి అక్షరం/మానుకోట,ఆగస్టు20:** మానుకోట జిల్లా గూడూరు మండలంలోని ఉగ్గంపెల్లిలో డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసిన పలువురు మరిపెడ మండల బి ఆర్ ఎస్ నేతలు.మంగళవారం డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డీ ఎస్ రెడ్యానాయక్ పుట్టినరోజును వారి స్వగృహం ఉగ్గంపెల్లిలో బి ఆర్ ఎస్ ముఖ్య నేతల మధ్య ఘనంగా జరుపుకున్నారు.వారి స్వగృహంలో కేకు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ మాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినవారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు.నాలుగు దశాబ్దాలుగా డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు నామీద నమ్మకంతో నియోజకవర్గ అభివృద్ధి భాధ్యతలు అప్పచెప్పినారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లానని,డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు,ప్రతి తండాకు రోడ్లు వేయించి,ప్రతి గ్రామంలో మురుగు కాల్వలు కట్టిచ్చి అభివృద్ధికి చిరునామాగా డోర్నకల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపానని అన్నారు.నా ప్రజలు ఇంత అభివృద్ధి చేసినా మార్పు కోరుకున్నారు వారి తీర్పును సిరి సావహిస్తానని అన్నారు.పరిపాలనలో ప్రజలు మార్పులు కోరుకోవడం సహజమేనని,మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని,రాష్ట్రంలో మాజీ సిఎం కెసి ఆర్ పరిపాలన చెరిగి పోనిదని,రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత సిఎం కేసి ఆర్ కే దక్కుతుందని ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కొన్ని తరాలవరకు చెరగని ముద్రగా నిలిచిపోతాయని అన్నారు.గత కాలంలో వ్యవసాయం దండగా అన్న రోజులనుండి వ్యవసాయం పండుగ అనే పరిస్థితికి తీసుకొచ్చి కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసినారని,మునుపెన్నడూ లేని ఎవరు అమలు చేయని పథకాలు కల్యాణలక్ష్మి,కేసి ఆర్ కిట్టు,రైతుభందు,రైతు భీమా,గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్టు,పల్లె ప్రజలకు వైద్యం చేరువ చేసేందుకు పల్లె దవాఖానలు,పరిపాలన సౌలభ్యం కొరకు జిల్లాల పెంపు,గ్రామ పంచాయితీల పెంపు ఇలా చెప్పాలంటే చాలా ఉన్నాయని కే సి ఆర్ పరిపాలనను ప్రజలు మరిచిపోలేరని అన్నారు.ఈ పుట్టినరోజు వేడుకలకు మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు,మాజీ జెడ్పీటీసీ శారద రవీందర్,మున్సిపల్ చైర్మన్ సింధూర రవి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుతరావు,మాజీ ఎంపిపి వెంకన్న,మండల నాయకులు గుగులోత్ రాంబాబు,తేజావత్ రవీందర్,నారెడ్డి సుదర్శన్ రెడ్డి,మండల మాజీ సర్పంచులు శ్వేత ముఖేష్,అజ్మీరా భేబి రాణి రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు ఊరుకొండ శ్రీనివాస్,పర్శురాములు,మక్సుద్ ఇంకా రెడ్యా నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కేంద్రంలో కుక్కల బెడద నియంత్రించాలని మున్సిపాలిటీ కమీషనర్‌కు వినతి

**- బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ ఆధ్వర్యంలో**




**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, ఆగస్టు20:** భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో స్థానిక తొర్రూర్ మున్సిపాలిటీ కమీషనర్ కు కుక్కల బెడద నియంత్రించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈసందర్భంగా బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ.. తొర్రూరు పట్టణంలో రోజురోజుకూ కుక్కల బెడద ఎక్కువైందని, పట్టణంలో ఏ వీధి లో చూసిన ఇరవై నుంచి ముప్పై కుక్కలు గుంపులుగా చేరి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయనీ, ముఖ్యంగా రాత్రి సమయంలో ఒంటరిగా నడిచి వెళ్ళే వారికి,ద్విచక్ర వాహనాల పై వెళ్ళే వారిని వెంబడిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.కుక్కల బెడద నుంచి తొర్రూరు పట్టణ ప్రజలను కాపాడాలని కోరారు.కుక్కల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను వెంటనే వినియోగం లోకి తేవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, అర్బన్ ఉపాధ్యక్షుడు గట్ల భరత్ అర్బన్ కార్యదర్శులు నడిగడ్డ సందీప్ తాటి జగదీష్ బీజేవైఎం అర్బన్ ఉపాధ్యక్షుడు జాలిగామ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు20:** 20 సంవత్సరాల అనుభవం ఉన్న సంస్థలు ఆలూరి కల్చరల్,సోషల్ ఆర్గనైజేషన్, ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జాతీయ,అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు.బెస్ట్ టీచర్ అవార్డులు,ఉత్తమ గురువు అవార్డులు,గౌరవ డాక్టరేట్ అవార్డులు అందజేయబడును.అనుభవం,నైపుణ్యం,గుర్తింపు ఉన్న వారు సంగీతం,నృత్యం, వాయిద్యం, సినీ గాయనీ గాయకులు,జానపద కళా కారులు,మిమిక్రీ,కవులు, యోగ చిత్రలేఖనం,సామాజిక కార్యకర్తలు,స్వచ్ఛందం సంస్థలు మొదలైన వివిధ రకాల కళాకారులు పాల్గొనవచ్చును.అన్ని కళా రూపాలు (సంగీతం, నృత్యం, జానపదం, మిమిక్రీ, కవిత్వం ,పద్యాలు, యోగా, పెయింటింగ్ మొదలైనవి.జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో ఘన సన్మానం చేయబడును.అన్ని కళా రూపాలు కళాకారులకు "బుక్ ఆఫ్ ఆలూరి స్టేట్ రికార్డ్" అందజేయబడును.తేదీ: 05-09-2024,సమయం : మధ్యాహ్నం 1 గం.నుండి సాయంత్రం6,వేదిక:రవీంద్ర భారతి, ఆడిటోరియం, హైదరాబాద్,దరఖాస్తు చివరి తేదీ 28-08-2024.

## నేడు భారత్ బంద్ విజయవంతం చేయాలి

**- మాలమహానాడు జిల్లా అధికారప్రతినిధి చిట్టిమల్ల మహేష్**

**- బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్**

**- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ) ఆగస్టు20:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో రేపటి బందుకు అన్నివర్గాల ప్రజలు సహకరించగలరు అని కోరడమైనది.అన్నదమ్ముల్లా కలిసి ఉన్న దళితులను వారి స్వార్థ రాజకీయ ఓట్ల కోసం సీట్ల కోసం వర్గీకరణ పేరుతో విభజన చేయాలని, సుప్రీం కోర్టు ద్వారా తీర్పు ఇచ్చేలా చేసిన దుర్మార్గులకు కనువిప్పు కలిగేలా మరియు సుప్రీంకోర్టు తాను చేసిన తప్పు తెలుసుకొని ఇచ్చిన తీర్పుపై పునః సమీక్ష చేయాలని డిమాండ్ చేస్తూ రేపు ఆగస్టు 21న వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన భారత్ బంద్ కు అన్ని వర్గాల ప్రజలు వ్యాపార సంస్థలు ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగ వాణిజ్య వ్యాపార విద్యా సంస్థలు మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ సందర్భంగా మాలమహానాడు మండల అధ్యక్షులు అనపర్తి నాగేష్ బీఎస్పీ మండల ఉపాధ్యక్షులు ఈదునూరు శ్రీకాంత్ మాలమహానాడు జిల్లా యూత్ నాయకులు ఎనమాల రాకేష్ మంగళపల్లి శ్రీకాంత్ చిట్టిమల్ల కిరణ్ ఎడ్ల రాజు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో వెంచర్లు లేఅవుట్ల గ్రీన్ ల్యాండ్ వివరాలు తెలపండి

**-సేవాలాల్ సేన మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్**

**-మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతిపత్రాన్ని అందజేశారు**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు20:** కొత్తగా మున్సిపాలిటీ ఏర్పడిన నాటినుండి నేటి వరకు తొరూరు పట్టణ కేంద్రంలో వెలసిన వెంచర్లు లేఅవుట్లు మునిసిపాలిటీకి అందజేసిన గ్రీన్ ల్యాండ్ వివరాలను తెలియజేయాలని సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్ అన్నారు. మంగళవారం జాటోత్ సురేష్ నాయక్ మున్సిపాలిటీలోని వెంచర్లు లేఅవుట్లు మున్సిపాలిటీకి అందజేసిన గ్రీన్ ల్యాండ్ వివరాలు రాతపూర్వకంగా అందజేయాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ 2018 నుండి నేటి వరకు తొర్రూరు పట్టణ పరిధిలో వ్యవసాయ ఆధారిత భూములు గా ఉన్న వాటిని వెంచర్లు చేసి సొమ్ము చేసుకుంటున్నారు తప్ప మునిసిపాలిటీకి గ్రీన్ ల్యాండ్ ఇచ్చిన దాఖలాలు లేవని... ఈ విషయంపై ఇప్పటికి వరకు ముగ్గురు కమిషనర్లు మారారని ఆ ముగ్గురికి పలుమార్లు విన్నవించిన ఎలాంటి సమాచారం అందించక పోగా వెంచర్లపై చర్యలు తీసుకున్న దాఖలాలు కూడా లేవని అన్నారు. ఇప్పటికైనా నూతనంగా వచ్చిన కమిషనర్ ఇలాంటి అక్రమ వెంచర్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. వెంచర్లు లేఅవుట్ల విషయంలో మునిసిపాలిటీకి గ్రీన్ ల్యాండ్ వచ్చే విధంగా కృషిచేసి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చాలని అన్నారు. కోరిన వివరాలను రాతపూర్వకంగా నాకు అందజేయాలని కమిషనర్ కోరారు.

## ఋణ మాఫీ కాని రైతులకు ప్రత్యేక కౌంటర్లు

**- మండల వ్యవసాయ అధికారి యాస్మిన్**



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు20:** రుణమాఫీ కానీ రైతులకోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని యాస్మిన్ వెల్లడించారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేధిక లో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ...రైతు రుణమాఫీ 2024 సంబంధించి మూడు విడుతల్లో రైతులకు చెందిన రుణమాఫీ ఖాతాలో జమ కానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అర్హులైన రైతులకు రుణమాఫీచేయడంజరుగుతుందన్నారు.రైతులకు సంబంధించిన రుణమాఫీ ఖాతాలు సాంకేతిక కారణాలతో కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు ఆధార్ కార్డులో ఉన్నటువంటి పేర్లలో సరి పోల్చలేని ఖాతాలు ఉన్నందున అట్టి రైతుల రుణమాఫీ రైతు12-12-2018 నుండి 09-12-2023 వరకు రుణం పొందిన ప్రతి రైతుకు జిఒ నెంబర్ 567 ప్రకారం రుణమాఫీ వర్తిస్తుందని,రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేధికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ఋణ మాఫీ కాని రైతులు నిర్దేశిత సమయంలో ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందన్నారు.

## ఎస్సై జి ఉపేందర్‌ని కలిసిన తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు20:** తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో నూతనంగా వచ్చిన తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ నీ తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు మర్యాదపూర్వక కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులుపంతం సురేందర్, పస్తం సాంబ, టి మనోహర్ స్వామి, ఎం శ్రీనివాస్, ఎండి బషీర్, కొండ్లె ఉమేష్, మంగళపల్లి నాగరాజు, ఇమ్మడి రాంబాబు, మడిపెద్ది కార్తీక్, ధర్మారపు యాకయ్య,పాషా, కోట శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన సమీక్ష సమావేశం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు20:** హన్మకొండ ఐడిఓసి కార్యాలయంలో ఖాజిపేట హ్రాజత్ సయ్యద్ షా అఫ్జల్ బియబాని దర్గా, ఉర్సు ఉత్సవాల ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.వారం రోజులపాటు సాగె ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో నగర్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, దర్గా పిఠాధిపతి ఖుస్రు పాషా, జి డబ్ల్యూ ఎంసి కమిషనర్ తానజీ వాకడే అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ముఖ్యంగా ఉత్సవాల ఏర్పాట్లకు విద్యుత్తు శాఖ, నీటి సరఫరా, ఆర్ అండ్ బి, వైద్య శాఖ, పోలీస్ శాఖ, ట్రాఫిక్, రైల్వే శాఖ అధికారులతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.గతంలో జరిగిన ఆటుపోట్లను ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఎలాంటి ఘటనలు జరగకుండా చూడాలని ఎమ్మెల్యే గారు ఆదేశించారు.ప్రజా రవాణా అధికంగా సాగుతునే తరుణం కాబట్టి ట్రాఫిక్ పోలీస్ శాఖ వారు అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ జరగాలికాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటి ఉత్సవం కాబట్టి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు,హేమరపాటు నిశితంగా ఉన్న సహించేది లేదన్నారు.ఈ సమావేశలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై సమీక్ష...

**• డిప్యూటీ సీఎం భట్టితో కలిసి మరోసారి ముఖ్యమంత్రి పరిశీలన...**



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 20 :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి స్థల పరిశీలన చేశారు.సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థలంగా భావిస్తోన్ భవన ప్రధాన ద్వారం వద్ద సీఎం, డిప్యూటీ సీఎంలు స్వయంగా తిరిగి పరిశీలించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై అధికారులతో నిర్వహించిన సమీక్ష వివరాలను, సచివాలయ ఆవరణలో ఉన్న పరిస్థితులతో బేరీజువేసుకుంటూ సీఎం, డిప్యూటీ సీఎం సమాలోచనలు చేశారు.రాష్ట్ర అధికారిక కేంద్రమైన సచివాలయ భవనంలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సగర్వంగా, సగౌరవంగా ప్రతిష్ఠిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే ప్రకటించారు. మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలో మాట్లాడుతూ, ఈఏడాది డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి తేదీ కూడా ప్రకటించారు. డిజైన్లు, ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. స్థల పరిశీలనలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మందుల సామేల్, సీనియర్ నేత కిచ్చెన్నలక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## పరకాల రాజీపేటలో కార్డెన్ సెర్చ్





**తొలి అక్షరం/పరకాల, ఆగస్టు 20 :** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ జా, డిసిపి ఆదేశాల మేరకు పరకాల పట్టణంలోని రాజీపేటలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ముందుగా డ్రగ్స్, సైబర్ మోసాలు, డయల్ 100, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వాహనాలను తనిఖీలు నిర్వహించి, సరైన పత్రాలు లేని 15 మోటారు బైకులను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఐ ఎం ఎఫ్ ఎల్ మద్యం బెల్ట్ షాపుల నుండి 6.2 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో పరకాల డివిజన్ ఫోర్స్, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆరుగురు ఐఏఎస్‌ల బదిలీ, అదనపు బాధ్యతలు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 20 :** తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేయడంతో పాటు అదనపు బాధ్యతలు అప్పగించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఆమ్రపాలికి పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగించింది. హెచ్ఎండీఏ, మూసీ అభివృద్ధి, హెచ్‌జీసీఎల్ అదనపు బాధ్యతల నుంచి ఆమ్రపాలిని ప్రభుత్వం రిలీవ్ చేసింది. మూసీ అభివృద్ధి కార్పోరేషన్ ఎండీగా దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వగా.. హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాస్తవ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చహత్ బాజ్‌పాయ్, హైదరాబాద్ జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి మయాంక్ మిత్తల్‌ను బదిలీ చేసింది.





# ప్రపంచ పర్యావరణ సంస్థ (డబ్ల్యూఈఓ) ప్రతిజ్ఞను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కోదండరాం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు20:** ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యవర్గం రూపొందించిన "ప్రతిరోజు పర్యావరణ ప్రతిజ్ఞ" కార్యక్రమ పోస్టర్లను తెలంగాణ జేఏసీ మాజీ చైర్మన్,తెలంగాణ ఉద్యమ రథసారథి,శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా సామాజిక తెలంగాణ జేఏసీ నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు, హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు డాక్టర్ డి రామచంద్రు నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజా ముఖ్యమంత్రి తెలంగాణ వనమహోత్సవం ద్వారా ప్రజలందరిని కాలుష్యరహిత సమాజ నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొందిస్తున్నారు ప్రజలందరి సహకారంతో దేశానికే ఆదర్శవంతమైన పరిపాలన కొనసాగిస్తున్నారు.ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలకి మా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది అని అన్నారు.తెలంగాణ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకుల సమక్షంలో తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్,తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు సమక్షంలో ప్రతిజ్ఞ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రపంచ పర్యావరణ సంస్థ పనిచేయడం మనందరికీ గర్వకారణం భవిష్యత్తులో ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం మానవ మనుగడ కోసం జీవజాతి సంరక్షణ కోసం చేయుము అన్ని కార్యక్రమాలకు నా నుంచి




తెలంగాణ ఉద్యమ సంస్థల నుంచి తెలంగాణ సమాజం నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరెడ్డి మాట్లాడుతూ...ప్రపంచ పర్యావరణ సంస్థ విద్యార్థి లోకాన్ని చైతన్యవంతులను చేయడం కోసం మహత్తరమైన కార్యక్రమాన్ని తీసుకోవడం మనందరికీ గర్వకారణం మా రెవిన్యూ ఉద్యోగులు డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అనుబంధ సంఘాలు పర్యావరణ పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యతను అందిస్తుంది.ప్రతి ఒక్కరు విధిగా పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు అవ్వాలి అందుకోసం మా వంతు తోడ్పాటు అందిస్తామన్నారు.ఈ సందర్భంగా తొమ్మిదో నిజాం నవాబ్ మాట్లాడుతూ...భవిష్యత్తు తరాల కోసం ప్రపంచ పర్యావరణ సమస్త అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర, ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి,ట్రెజరర్ రిజ్వాన్ అహ్మద్ చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు అభినందించాలి ప్రకృతిని కాపాడుకోవడం అంటే దైవాన్ని పరిరక్షించుకోవడమే అన్ని




మతాలు అన్ని గ్రంథాలు పర్యావరణంతోనే ముడిపడి ఉన్నాయి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రపంచ పర్యావరణ సంస్థ పిలుపును స్వీకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు భద్ర మాట్లాడుతూ...పౌర సమాజం ఉద్యమ సంఘాలు రాజకీయ పార్టీలు ప్రభుత్వం ప్రతి ఒక్కరు కూడా రేపటి తరం కోసం ఆలోచించాలన్న ఒకే ఒక లక్ష్యంతో ప్రతిరోజు పాఠశాలల్లో విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కల్పిస్తూ ఇప్పటికే వందకు పైచిలుక పాఠశాలలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రతిజ్ఞ కార్యక్రమం ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుంది ఇకముందు దీన్ని జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో ప్రతి విద్యార్థి తన విద్యార్థి సదస్సులో కనీస బాధ్యతగా కార్యక్రమాల రూపొందిస్తున్నామన్నారు. ఇందుకు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాలు ఉపాధ్యాయ లోకం జర్నలిస్టులు మేధావులు అందరి మద్దతు తోడ్పాటు కావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# రామప్ప శిల్పకళ వైభవం అద్భుతం

**• రూ.90 కోట్ల నిధులతో శృతి వనం ఏర్పాటుకు ప్రతిపాదనలు • అన్ని హంగులతో రామప్ప రిజర్వాయర్ అభివృద్ధి • పర్యాటక ప్రాంతాలలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం • పర్యాటకంనకు అత్యధిక నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం • అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్న కాకతీయ కట్టడాలు: మంత్రి జూపల్లి కృష్ణారావు..**

**తొలి అక్షరం/ములుగు/వెంకటాపూర్,ఆగస్టు 20 :** ములుగు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తుందని, జిల్లాలోని కాకతీయ కట్టడాలు అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నాయని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నా రు. రానున్న రోజులలో ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారిపోతుందని అభిప్రాయపడ్డారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లతో కలిసి వెంకటాపూర్ మండలంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం మంత్రి



మాట్లాడుతూ ఎనమిది వందల సంవత్సరాల క్రితం నిర్మించిన రామప్ప ఆలయం నేటికి చెక్కుచెదరకుండా ఉందని, అప్పటి కాకతీయులు వారి మేధస్సును వినియోగించి భారీ రాయిలతో శిల్పాలను చెక్కి అద్భుతంగా అమర్చారని ఇలాంటి కట్టడాలు నేటి సమయంలో కట్టను ఎవరి తరం కాదని అన్నారు. ఇక్కడి ప్రాంతంలో పర్యటించే పర్యాటకులకు కనీస వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో చర్యలు తీసుకుంటున్నామని, రామప్ప సరస్సులో నీరు సమృద్ధిగా ఉండటం సంతోషకరమని అన్నారు. ప్రతి నెలలో ఎమ్మెల్యే లు, మంత్రులు ఒక్కసారైనా పర్యాటక ప్రాంతాల్లో పర్యటించాలని దీంతో మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని అన్నారు. ఇక్కడి పర్యాటక ప్రాంతాలను జాతీయ అంతర్జాతీయ గుర్తింపు పొందడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ 90 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా యంత్రాంగం ద్వారా మంత్రికి నివేదిక సమర్పించడం జరిగిందని, 14 సంవత్సరాల క్రితం లక్నవరంలో ఉయ్యాల వంతెన ఏర్పాటు చేయడంతో పర్యాటకులను అత్యధికంగా ఆకర్షిస్తుందని అదే తరహాలో రామప్ప సరస్సులో ఉయ్యాల వంతెన ఏర్పాటు చేయాలని మంత్రిని కోరా



రు. రామప్ప ప్రాంతంలో ప్రసాద్ పథకం ద్వారా పనులు కొనసాగుతున్నాయని, గోదావరి పరిహక ప్రాంతాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తే పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలోని రామప్ప, లక్నవరం సరస్సులు ఉండగా, మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ ప్రాంతంలో స్మృతి వనం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. రామప్ప లో పర్యాటకులకు అన్ని వసతులు కల్పించడంతో పాటు రిజర్వాయర్ ను అన్ని హంగులతో అభివృద్ధి చేస్తామని అన్నారు.ములుగు జిల్లాల్లో అందమైన అడవులు , పర్యాటక ప్రాంతాలు, జలపాతాలు, గోదావరి పరివాహక ప్రాంతాల చుట్టూ ఉన్న కట్టడాలను మరింత అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక శాఖను అద్భుతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి షభరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు, జిల్లా మండల అధికారులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అందని రైతులను గుర్తించండి

**- వారికి అండగా నిలబడి అధికారులకు తెలపండి**

**- సమాచారం తెలియచేసి నిలదీయండి**

**- బిఆర్ఎస్ శ్రేణులకు మాజీమంత్రి వేముల పిలుపు**

**తొలి అక్షరం/నిజామాబాద్,ఆగస్టు 20 :** గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారులకు దరఖాస్తు చేసుకునే రుణమాఫీ కాలేని రైతులకు నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు ఎక్కడికక్కడ అండగా నిలవాలని, వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందించాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పిలుపు నిచ్చారు. నేరుగా రైతులను గుర్తించి వారి వివరాలను అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. దరఖాస్తు చేసుకునే రైతులకు ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే స్థానికంగా ఉండే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను సంప్రదించాలని రైతులకు సూచించారు. రుణం తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ అయ్యేవరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని ఆయన పునరుద్ఘాటించారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ తొమ్మిది నెలల క్రితం బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిందని ఎమ్మెల్యే వేముల అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒకటి రైతులకు ఆగస్టు 15వ తేదీ వరకు పూర్తిగా రుణమాఫీ చేస్తామని చెప్పారని, రాష్ట్రంలో ఏ జిల్లాకు వెళ్లినా.. ఆ జిల్లాలోని ప్రముఖ దేవాలయాల మీద ఒట్టు వేసి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని హామీని మరిచి



పోయారని అన్నారు. వందశాతం రుణమాఫీ చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు.. సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరితే క్యాంపు కార్యాలయంపై గుండాలను పంపించి దౌర్జన్యం చేయించారని మండిపడ్డారు. దానికి పోలీసులు వత్తాసు పలకడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారి పోయాయని అన్నారు. రాష్ట్రంలోని ఏ జిల్లాకు వెళ్లినా హత్యలు, మహిళలపై అఘాయిత్యాలు, దొంగతనాలు పెరిగిపోయాయని అన్నారు. సిద్దిపేటలో అర్ధరాత్రి జరిగిన సంఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని, బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే ఊరుకునేది లేదని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన రుణమాఫీ హామీని వంద శాతం అమలు చేసేలా బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలుస్తుందని అన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా 30 నుంచి 40 శాతం వరకు కూడా రుణమాఫీ కాలేదని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే భేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏ సీఎం ప్రవేశ పెట్టని రైతుబంధును కేసీఆర్ ప్రవేశపెడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతుబంధు పడలేదని అన్నారు. దేశంలో అతి తక్కువ కాలంలోనే సీఎం దిష్టిబొమ్మను దహనం చేసే వరకు దిగజారిన ఏకైక వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల శవయాత్ర చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రైతులకు రుణమాఫీ చేయాలని వేముల డిమాండ్ చేశారు.